# భారత ఆర్థిక వ్యవస్థ

1. ప్రవాస భారతీయులు (NRI's) కింది ఏ ఖాతాను భారతదేశంలో తమ బ్యాంకు ఖాతాలో ప్రారంభించగలరు?

1) కరెంట్ ఖాతా 2) పొదుపు ఖాతా 3) లాకర్ ఖాతా 4) కాలపరిమితి ఖాతా

2. 'పర్యావరణం' గురించి జారీ చేసిన ఆర్డినెన్స్‌పై నివేదిక సమర్పించిన కమిటీ ఏది?

1) అశోక్ చావ్లా 2) టి.ఎస్.ఆర్. సుబ్రహ్మణ్యం
3) కౌశిక్ బసు 4) అరవింద్ సుబ్రహ్మణ్యం

3. 'స్థూల దేశీయ పొదుపు'కు అత్యధిక వాటాను అందిస్తున్న రంగం ఏది?

1) గృహ రంగం 2) ప్రభుత్వ రంగం 3) పరిశ్రమల రంగం 4) వ్యవసాయ రంగం

4. 'శూన్యాధార బడ్జెట్' (Zero based budget) అంటే...?

1) అపరిమిత ద్రవ్యలోటు
2) కొత్త పథకాలు లేకపోవడం
3) కిందటి కేటాయింపులతో సంబంధం లేకుండా ప్రతిసారి కొత్త కేటాయింపులు చేయడం
4) కిందటి పథకాలన్నింటినీ రద్దు చేయడం

5. Multilateral Investment Guarantee Agency (MIGA) అనే అభివృద్ధి ఆర్థిక సంస్థను ప్రపంచ బ్యాంకు (IBRD) ఏ సంవత్సరంలో ఏర్పాటు చేసింది?

1) 1988 2) 1989 3) 1990 4) 1991

6. 'MIGA'లో 181వ సభ్యదేశంగా చేరిన దేశం ఏది?

1) నేపాల్ 2) భూటాన్ 3) బంగ్లాదేశ్ 4) అఫ్ఘనిస్థాన్

7. కిందివాటిలో ఐక్యరాజ్య సమితి (UNO)తో సంబంధం ఉన్న సంస్థ ఏది?

1) యూనివర్సల్ పోస్టల్ యూనియన్ (UPU)
2) అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF)
3) వ్యవసాయ, ఆహార సంస్థ (FAO)
4) పైవన్నీ

8. ఐక్యరాజ్య పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (UNIDO) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) జెనీవా 2) వియన్నా 3) పారిస్ 4) బెర్న్

9. అంతర్జాతీయ వ్యవసాయ అభివృద్ధి నిధిని (IFAD) ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

1) 1945 2) 1956 3) 1977 4) 1988

10. ప్రపంచ మేధో హక్కుల సంస్థ (WIPO) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) పారిస్ 2) రోమ్ 3) వాషింగ్టన్ 4) జెనీవా

11. ప్రపంచ పర్యాటక సంస్థ (UNWTO) ప్రధాన కార్యాలయం మాడ్రిడ్‌లో ఉంది. ఇది ఏ దేశంలో ఉంది?

1) నార్వే 2) స్వీడన్ 3) స్పెయిన్ 4) ఫిన్లాండ్

12. స్విట్జర్లాండ్‌లోని ప్రపంచ ఆర్థిక ఫోరమ్ (WEF) ఎప్పుడు ఏర్పాటైంది?

1) 1969 2) 1970 3) 1971 4) 1990

**13.** ప్రపంచ ఆర్థిక ఔట్‌లుక్ (WEO) అనే సర్వే నివేదికను సంవత్సరానికి రెండుసార్లు విడుదల చేసే సంస్థ?

1) IBRD 2) IMF 3) WTO 4) UNCTAD

**14.** United Nations Confernce on Trade and Development (UNCTAD) అనే ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ సభ్య దేశాలు ఎన్ని?

1) 194 2) 190 3) 191 4) 192

**15.** కిందివాటిలో 'భారత్ నిర్మాణ్ యోజన'లో భాగం కానిది?

1) నీటిపారుదల 2) టెలిఫోన్ సౌకర్యం 3) తాగునీరు 4) విద్య

**16.** 1975లో ఏర్పాటైన వ్యవసాయ ధరల కమిషన్ ఏ సంవత్సరంలో వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్‌గా (CACP) మారింది?

1) 1975 2) 1985 3) 1995 4) 2000

**17.** కేంద్ర గణాంక సంస్థ (CSO) ప్రథమ ఆర్థిక సెన్సస్ (Economic Census) చేపట్టిన సంవత్సరం ఏది?

1) 1955 2) 1966 3) 1977 4) 1988

**18.** ఆరో ఆర్థిక సెన్సస్‌ను ఎప్పుడు చేపట్టారు?

1) 2013 2) 2014 3) 2015 4) 2016

**19.** 'Cross border exchange' అంటే....?

1) భారతదేశంలో విదేశీ మారక వ్యాపారం

2) భారత రూపాయల్లో హవాలా వ్యాపారం

3) చట్టవిరుద్ధ మార్గంలో భారత రూపాయి మార్పిడి

4) విదేశాల్లో భారతదేశ వ్యాపారం

**20.** 2015 నుంచి కార్యకలాపాలు ప్రారంభించిన 'విస్తారా' ఎయిర్‌లైన్స్‌లో భారతదేశానికి చెందిన టాటాసన్స్‌తోపాటు ప్రధాన విదేశీ భాగస్వామి ఎవరు?

1) మలేషియా ఎయిర్ లైన్స్ 2) సింగపూర్ ఎయిర్‌లైన్స్

3) ఖతర్ ఎయిర్‌వేస్ 4) క్వాంటాస్ ఎయిర్‌వేస్

**21.** కిందివాటిలో ఖరీఫ్ (Kharif) పంటలు ఏవి?

1) గోధుమ, బార్లీ, ఓట్స్

2) వరి, మొక్కజొన్న, పత్తి, కొన్ని చిరుధాన్యాలు

3) నూనెగింజలు, పప్పుధాన్యాలు

4) చిరుధాన్యాలు (Millets) మాత్రమే

**22.** 2016 – 17 సీజన్‌లో ఖరీఫ్ పంటల్లో 'ఏ' గ్రేడ్ వరికి ప్రకటించిన కనీస మద్దతు ధర ఎంత?

1) రూ. 1470/ క్వింటాల్ 2) రూ. 1510/ క్వింటాల్

3) రూ. 1570/ క్వింటాల్ 4) రూ. 1410/ క్వింటాల్

**23.** భారతదేశంలో అత్యధికంగా గోధుమను పండించే రాష్ట్రం ఏది?

1) పంజాబ్ 2) హరియాణా 3) ఉత్తర్ ప్రదేశ్ 4) బిహార్

**24.** ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (FDI's) ప్రభుత్వం ఆటోమేటిక్ రూట్‌లో ఎంత శాతం అనుమతిస్తుంది?

1) 26% 2) 36% 3) 46% 4) 49%

**25.** జీవిత బీమా, జనరల్ బీమాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న భారతదేశంలోని ఇన్సూరెన్స్ సంస్థల సంఖ్య?

1) 52 2) 53 3) 54 4) 55

**26.** ప్రభుత్వ రంగంలో మొదటి ఎగుమతి ప్రాసెసింగ్ మండలిని (Export Processing Zone) ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) కాండ్లా 2) విశాఖపట్నం 3) కోచి 4) సూరత్

**27.** 'ఎల్లో రివల్యూషన్' దేనికి సంబంధించింది?

1) పసుపు 2) పండ్లు

3) కూరగాయలు 4) నూనెగింజలు (నూనెలు)

**28.** వ్యవసాయ సెన్సస్ ప్రకారం భారతదేశంలో కమతాల సగటు పరిమాణం?

1) 1.5 హెక్టార్లు 2) 1.75 హెక్టార్లు 3) 1.25 హెక్టార్లు 4) 1.15 హెక్టార్లు

**29.** 2017లో విడుదల చేసిన మానవాభివృద్ధి నివేదికలో 2015 కి సంబంధించిన మానవాభివృద్ధి సూచికలోని 188 దేశాల్లో భారత్ ఎన్నో స్థానంలో ఉంది?

1) 128 2) 129 3) 130 4) 131

**30.** కిందివాటిలో కేంద్ర బ్యాంకు (RBI) పరిమాణాత్మక (Quantitative) పరపతి నియంత్రణ సాధనం ఏది?

1) బ్యాంకు రేటు 2) బహిరంగ మార్కెట్ కార్యకలాపాలు

3) నగదు నిల్వల నిష్పత్తి 4) అన్నీ

**31.** కిందివాటిలో కేంద్ర బ్యాంకు గుణాత్మక (Qualitative) పరపతి నియంత్రణ సాధనం ఏది?

1) వినియోగదారుడి పరపతి నియంత్రణ 2) పరపతి రేషనింగ్

3) ప్రత్యక్ష చర్య (ఆర్‌బీఐ జోక్యం) 4) అన్నీ

**32.** కిందివాటిలో వినియోగదారుల ధరల ఆధారిత సూచిక (CPI) ను, గణాంకాలను భారతదేశంలో విడుదల చేసే కేంద్ర మంత్రిత్వశాఖ ఏది?

1) ఆర్థిక మంత్రిత్వ శాఖ 2) కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ

3) వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 4) కేంద్ర గణాంకాలు, పథకాల అమలు శాఖ

**33.** ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు (RRB) లలో సంబంధిత ప్రాయోజిత (sponsor) బ్యాంకు వాటా ఎంత ఉంటుంది?

1) 35% 2) 50% 3) 49% 4) 26%

**34.** 'మిల్క్ మేన్ ఆఫ్ ఇండియా'గా ప్రసిద్ధి చెందినవారు?

1) వర్గీస్ కురియన్ 2) ఎం.ఎస్. స్వామినాథన్

3) డాక్టర్ అరుణ్‌కృష్ణన్ 4) దుర్గేష్ పటేల్

**35.** ఆసియాలో మొదటి స్టాక్ ఎక్స్ఛేంజ్ ఏది?

1) బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ 2) నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్

3) షెంజెన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ 4) షాంఘై స్టాక్ ఎక్స్ఛేంజ్

**36.** ప్రపంచ తేయాకు ఉత్పత్తిలో భారతదేశం ఏ స్థానంలో ఉంది?

1) 1వ 2) 2వ 3) 3వ 4) 4వ

**37.** కాఫీ ఉత్పత్తిలో ప్రపంచంలో ప్రథమస్థానంలో ఉన్న దేశం?

1) బ్రెజిల్ 2) కొలంబియా 3) ఇండోనేషియా 4) ఇండియా



www.eenadupratibha.net

**38.** 'ఫార్చ్యూన్ గ్లోబల్ 500' జాబితాలో ప్రథమస్థానంలో ఉన్న అమెరికా కంపెనీ?

1) ఫోర్డ్ ఆటోమొబైల్ 2) వాల్‌మార్ట్ రిటైల్ 3) మోటరోలా 4) ఆపిల్

**39.** 'ఫార్చ్యూన్ – 2016' బిజినెస్ పర్సన్ ఆఫ్ ద ఇయర్ ఎవరు?

1) జెఫ్ బెజోస్ 2) టిమ్‌కుక్

3) అజయ్‌పాల్‌సింగ్ బంగా 4) మార్క్ జుకర్‌బర్గ్

**40.** 'ఫార్చ్యూన్ – 2016' బిజినెస్ పర్సన్ ఆఫ్ ద ఇయర్‌లో అయిదోస్థానంలో ఉన్న ప్రవాస భారతీయుడు ఎవరు?

1) సుందర్ పిచయ్ 2) సత్య నాదెళ్ల

3) అజయ్‌పాల్‌సింగ్ బంగా 4) ఇంద్రా నూయీ

**41.** 2017లో ప్రకటించిన ఫోర్బ్స్ ప్రపంచ బిలియనీర్ల జాబితాలో ప్రథమ స్థానంలో ఉన్నది ఎవరు?

1) వారెన్ బఫెట్ 2) బిల్‌గేట్స్ 3) జెఫ్ బెజోస్ 4) మార్క్ జుకర్‌బర్గ్

**42.** ఫోర్బ్స్ 2017 ప్రపంచ బిలియనీర్ల జాబితాలో ముకేశ్ అంబానీ ఎన్నో స్థానంలో ఉన్నారు? (భారత్‌లో తొలిస్థానం)

1) 33వ 2) 34వ 3) 35వ 4) 36వ

**43.** 2017 ఫోర్బ్స్ జాబితా ప్రకారం 101 బిలియనీర్లతో ప్రపంచ బిలియనీర్లలో భారత్ స్థానం ఎంత?

1) నాలుగు 2) అయిదు 3) ఆరు 4) ఏడు

**44.** మొదటి మహిళల పోస్టాఫీసును ఎక్కడ ప్రారంభించారు?

1) ముంబయి 2) హైదరాబాద్ 3) కోల్‌కతా 4) న్యూదిల్లీ

**45.** 'ప్యాలెస్ ఆన్ వీల్స్' పేరుతో (దీన్ని స్వర్ణరథంగా పేర్కొంటారు) విలాసవంతమైన రైలును ఎక్కడ ప్రారంభించారు?

1) తెలంగాణ 2) కేరళ 3) కర్ణాటక 4) హిమాచల్‌ప్రదేశ్

**46.** కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'పహల్' (PAHAL) పథక ఉద్దేశం ఏమిటి?

1) బాలికా విద్యను ప్రోత్సహించడం

2) స్వచ్ఛభారత్ కోసం

3) LPG సబ్సిడీని వినియోగదారులకు బదిలీ చేయడం

4) స్కూళ్లలో మరుగుదొడ్లు

**47.** భారతదేశంతో అతిపెద్ద అంతర్జాతీయ వ్యాపార భాగస్వామ్య దేశం ఏది?

1) UAE 2) చైనా 3) అమెరికా 4) రష్యా

**48.** కిందివాటిలో భారతదేశ ఎగుమతుల్లో ప్రథమ స్థానంలో ఉన్నవి?

1) జెమ్స్, విలువైన లోహాలు 2) ఖనిజ ఇంధనాలు

3) వాహనాలు 4) యంత్ర పరికరాలు

**49.** కిందివాటిలో భారతదేశ దిగుమతుల్లో ప్రథమ స్థానంలో ఉన్నవి?

1) యంత్రపరికరాలు 2) ఎలక్ట్రికల్ యంత్రాలు

3) ఖనిజ ఇంధనాలు 4) జెమ్స్, విలువైన లోహాలు

**50.** కాంపిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (CCI) ఛైర్‌పర్సన్ ఎవరు?

1) అగస్టీన్ పీటర్ 2) సుధీర్ మిత్తల్

3) డబ్ల్యూ.సి. నహతా 4) దేవేందర్ కుమార్ సిక్రి

**51.** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల చట్టం (MSME Act) ఎప్పుడు రూపొందించారు?

1) 2006 2) 2007 3) 2008 4) 2009

**52.** తయారీ రంగంలో సూక్ష్మ (Micro) పరిశ్రమల పెట్టుబడి పరిమితి ఎంత?

1) రూ. 10 లక్షలు 2) రూ. 20 లక్షలు 3) రూ. 25 లక్షలు 4) రూ. 15 లక్షలు

**53.** సేవల రంగంలో మధ్యతరహా (Medium) పరిశ్రమల పెట్టుబడి పరిమితి ఎంత? (రూపాయల్లో)

1) 5 నుంచి 10 కోట్లు 2) 2 నుంచి 5 కోట్లు

3) 1 నుంచి 5 కోట్లు 4) 2 నుంచి 10 కోట్లు

**54.** కొల్లూర్ (Kollur) వజ్రాల గనులు ఉన్న రాష్ట్రం ఏది?

1) మధ్యప్రదేశ్ 2) ఆంధ్రప్రదేశ్ 3) తెలంగాణ 4) ఝార్ఖండ్

**55.** అబిద్ హుస్సేన్ కమిటీ దేనికి సంబంధించింది?

1) వ్యవసాయ రంగం 2) చిన్నతరహా పరిశ్రమలు

3) పెద్దతరహా పరిశ్రమలు 4) బ్యాంకింగ్ రంగం

**56.** భండారీ కమిటీ దేనికి సంబంధించింది?

1) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పునర్నిర్మాణం

2) ప్రైవేట్ బ్యాంకుల స్థాపన

3) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల కోసం

4) ఇన్సూరెన్స్ రంగం

**జవాబులు**

1-4; 2-2; 3-1; 4-3; 5-1; 6-2; 7-4; 8-2; 9-3; 10-4; 11-3; 12-3; 13-2; 14-1; 15-4; 16-2; 17-3; 18-1; 19-1; 20-2; 21-2; 22-2; 23-3; 24-4; 25-1; 26-1; 27-4; 28-4; 29-4; 30-4; 31-4; 32-4; 33-1; 34-1; 35-1; 36-2; 37-1; 38-2; 39-4; 40-2; 41-2; 42-1; 43-1; 44-4; 45-3; 46-3; 47-2; 48-1; 49-3; 50-4; 51-1; 52-3; 53-2; 54-2; 55-2; 56-1.

**రచయిత: దాడి నారాయణరావు**